

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్   సంపుటి : 03   సంచిక : 130   ఎడిటర్ : జి.రాజేష్   బుధవారం 5 ఆగష్టు 2026   పేజీలు : 6   వెల రూ. 4.00



## తెలుగుజాతి గర్వించేలా అమరావతి

- 2028 నాటికి నిర్మాణాలు పూర్తి
- అద్భుతంగా మంత్రులు, ఎమ్మెల్యేల,ఎమ్మెల్సీల నివాసాలు
- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపో నున్న సీఎం చంద్రబాబు
- మంత్రులు అనగాని, సవిత

2లో

# డబుల్ ఇంజిన్ సర్కార్... ట్రిపుల్ రీజియన్ ప్రణాళిక


**రెండేళ్ల పాలనపై సీఎం చంద్రబాబు ప్రొగ్రెస్ రిపోర్ట్**

- శమకోర్చి వ్యవస్థలను గాడిన పెడుతున్నాం
- సంక్షేమం- అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తున్నాం
- కేంద్రం అండ లేకుంటే కోలుకోవడం కష్టమయ్యేది
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలూ తెలుసుకోవాలి
- జీవితంలో ఎన్నడూ లేనంతగా గత రెండేళ్లలో కష్టపడ్డాను
- పీపీపీని వ్యతిరేకిస్తారు... భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ మాత్రం మాదంటారు

మిగతా 2లో

విభజన నాటి కంటే 2019-24 మధ్యన జరిగిన విధ్వంసం వల్లే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నష్టపోయిందని, ఈ సమస్యను అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ పాలన సాగిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తన జీవితంలో ఎన్నడూ పడనంత కష్టాన్ని గత రెండేళ్లల్లో పడ్డానని తెలిపారు. ఈ రెండేళ్ల కాలంలో రాష్ట్రాన్ని మొత్తంగా గాడిలో పెట్టేశామని చెప్పడంలేదన్న సీఎం రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేలా పోయిన బ్రాండ్‌ను ఎస్టాబ్లిష్ చేశామన్నారు. ఆర్థిక వెసులుబాటు లేకున్నా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సంక్షేమాన్ని అందిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ వ్యయాలు, ప్రభుత్వ భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలు ప్రజలకూ తెలియాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

అమరావతి, ఐఎన్‌బిటైమ్స్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా కాన్ఫరెన్స్‌లో రెండేళ్ల ఆర్థిక స్థితిగతులపై సీఎం చంద్రబాబు ప్రొగ్రెస్ రిపోర్ట్ ప్రజెంట్ చేశారు. 2019--24 మధ్య రాష్ట్రంలో వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని, ప్రజలు, అధికారులు, ఉద్యోగులు భయపడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఆ పాలనపై ప్రజల్లో వచ్చిన నిశ్శబ్ద విప్లవమే 2024 ఎన్నికల ఫలితాలని చెప్పారు. 2024 ఎన్నికల సమయంలో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని, బ్రాండ్ ఏపీని తిరిగి తీసుకొస్తామని ప్రజలకు హామీ ఇచ్చామని సీఎం అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలనుఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. చెప్పిన విధంగా ఇచ్చిన తేదీల్లో సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. సంక్షేమంతో పాటు రాష్ట్రానికి ఆదాయం సమకూర్చే అభివృద్ధి కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రానికి ఆదాయం పెరగాలంటే ముందుగా అభివృద్ధి జరగాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అందుకే పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక వసతులు, కొత్త రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆ మేరకు కొత్త పాలసీలు తెస్తుందని సీఎం వివరించారు.సమర్ధవంతంగా పనిచేస్తే ప్రజలు సహకరిస్తారు.. ప్రభుత్వం సమర్ధంగా పనిచేస్తే ప్రజలు కూడా అభివృద్ధిలో ఏ స్థాయిలో భాగస్వాములు అవుతారో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారం భోత్సవం చాటిచెప్పిందని ముఖ్యమంత్రి అన్నారు.





## తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

- మాజీమంత్రి హరీష్ రావుపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపణలు



## నగరంలో పెద్ద ఎత్తునకల్తీ మసాలాల తయారీ

- 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం
- 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు
- కల్తీ మసాలాలలో క్యాన్సర్ వంటి ప్రమాదాలు
- కల్తీలపై సిట్ ద్వారా దర్యాప్తు చేపడతాం
- ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి

2లో

# జల్ జీవన్ పనుల వేగం మరింత పెంచాలి

- తీర ప్రాంత తాగునీటికి జల్ జీవన్ భద్రత
- రెండు ప్రాజెక్టుల కింద రూ.270 కోట్ల విలువైన పనులు పురోగతిలో
- 400 కిలోమీటర్లకు పైగా పైప్‌లైన్ నిర్మాణం పూర్తి
- నాణ్యత ప్రమాణాలను స్వయంగా పరిశీలిస్తా
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో జల్ జీవన్ మిషన్ కింద అమరజీవి జలధార ప్రాజెక్టు ద్వారా ఆయా జిల్లాల పరిధిలోని తీర ప్రాంత గ్రామాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో 33 లక్షల మందికి దాహార్తి తీర్చే బలమైన సంకల్పాన్ని ఈ ప్రాజెక్టుల ద్వారా ముందుకు పరిధిలో 33 లక్షల

- మిగతా 2లో పేజీలో

## నాన్ ఆక్వా జోన్ కూ రాయితీ విద్యుత్

- యూనిట్ రూ.1.50 చొప్పున ఈ నెల నుంచే అమలు
- ఆఫ్ షైల్ పొగాకుపై కిలోకు రూ.10 మద్దతు
- ఎల్ నినో సంక్షోభ నివారణ ప్రణాళికతో రైతుల వద్దకు
- ఆగస్టు 7 నుంచి రైతులకు అవగాహన కార్యక్రమాలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు



మిగతా 2లో

INB TIMES
తెలుగు దినపత్రిక Telugu Daily News Paper
బుధవారం 05- 08- 2026

## తెలుగుజాతి గర్వించేలా అమరావతి

అమరావతి, : తెలుగు జాతి గర్వించేలా రాజధాని అమరావతిని సీఎం చంద్రబాబు నిర్మిస్తున్నారని, 2028 ఆగస్టు నాటికి మొదటి విడత నిర్మాణాలు పూర్తి చేస్తామని రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత తెలిపారు. అబద్ధపు పునాదులపై ఏర్పడిన వైసీపీ ఆనాడు అమరావతి గ్రాఫిక్స్ అని తప్పుడు ఆరోపణలు చేసి పబ్బం గడుపుకుందన్నారు. గ్రాఫిక్స్ కు, వాస్తవాలకు జగన్ కు తేడా తెలియదా అని ప్రశ్నించారు. జగన్ విధ్వంసపు క్రెడిట్ ఎవ్వరికీ అక్కర్లేదని, తమ ప్రభుత్వానికి అభివృద్ధి అని స్పష్టం చేశారు. చదువు గురించి జగన్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని, స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో చదువుకున్న మంత్రి నారా లోకేశ్ తో ఆయనకేంటి పోలికని ఎద్దేవా చేశారు. రాజధాని అమరావతి పనులను మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, ఎస్.సవిత మంగళవారం పరిశీలించారు. తొలుత మంత్రుల నివాసాలను తరవాత సచివాలయం, హెచ్ ఓడీ ఐకానిక్ టవర్లను, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల టవర్లను పరిశీలించారు. ఇప్పటికే పూర్తయిన మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాసాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలపై మంత్రులు ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తమను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ముందుగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, అబద్ధపు పునాదులపై ఏర్పడిన వైసీపీ అమరావతిలో గ్రాఫిక్స్ నిర్మాణాలంటూ తప్పుడు ప్రచారాలు చేసిందన్నారు. మంత్రి నారా లోకేశ్ ఎందుకు రాజీనామా చేయాలని వైసీపీనుద్దేశించి మంత్రి అనగాని ప్రశ్నించారు. విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చినందుకా, రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నందుకా అని నిలదీశారు. మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ హితవు పలికారు.

జగన్ ది విధ్వంసం... మాది అభివృద్ధి...

ప్రపంచం మెచ్చేలా గ్రీన్ ఫీల్డ్ రాజధానిని సీఎం చంద్రబాబు నిర్మిస్తుండడం చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. జగన్ ది విధ్వంసం క్రెడిట్ అని, తమ ప్రభుత్వానికి అభివృద్ధి క్రెడిట్ అని అన్నారు. రప్పా రప్పా నరకడం, విధ్వంసం, దోపిడీ, అరాచకం ఇవి జగన్ క్రెడిట్ అని అన్నారు. ఆ క్రెడిట్ ను ఎవ్వరూ ఆశించరన్నారు. ప్రజలు ఛీ కొట్టడంతో ఇప్పుడు మావిగన్ అంటూ మరో డ్రామా ఆడుతున్నారన్నారు. మావిగన్ ఎక్కడుందో కూడా తెలియని అజ్ఞాని జగన్ అని విమర్శించారు. నిరసనల పేరుతో రాష్ట్రంలో జగన్, వైసీపీ నాయకులు విధ్వంసం సృష్టిస్తున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

హైదరాబాద్,ఆగస్ట్4: ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్ -ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. 3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ అయిల్ నకిలీ మసాలాల్లో వినియోగించినట్టు గుర్తించామన్నారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ కల్తీ మసాలా తయారీముఠా కేసులో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రకటించారు. ప్రమాదకర రసాయనాలతో టన్నుల మసాలా దినుసులను తెలుగు రాష్ట్రాలకు ఈ ముఠా సరఫరా చేస్తోందని తెలిపారు. సిట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై హెచ్ -ఫాస్ట్ మెరుపు దాడులు చేసిందని సీపీ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిం డాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఊ- ఈం÷ ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

హైదరాబాద్,ఆగస్ట్4: బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని మహేశ్ గౌడ్ ఆరోపించారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు.తిరుపతికి వెళ్లినప్పుడు మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం దేవుడిని ప్రార్థించడం సహజమని.. కానీ మాజీ మంత్రి మాత్రం ప్రజలకు కీడు జరగాలని పూజలు చేశారని విమర్శించారు. తన రాజకీయ స్వార్థం కోసమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై నిజాలు బయటపెట్టినందుకే అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌లకు లీగల్ నోటీసులు పంపించారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. యాదగిరిగుట్టకు వెళ్లి పొర్లు దండాలు పెట్టి మరీ ఏం చేశారో ప్రజలకు హరీశ్ రావు చెప్పాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. గతంలో మంత్రాలు, తంత్రాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు ఉన్నాయని, దేశంలోని కొన్ని రాష్టాల్లో ఇలాంటి ఆచారాలను బలంగా నమ్ముతారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# నాన్ ఆక్వా జోన్ కూ రాయితీ విద్యుత్

అమరావతి, : ఈ నెల నుంచే నాన్ ఆక్వా జోన్ లో ఉన్న ఆక్వా రైతులకూ రాయితీపై విద్యుత్ అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆక్వా జోన్ పరిధిలో ఇస్తున్నట్లే నాన్ ఆక్వా జోన్ లో ఉన్న రైతులకూ యూనిట్ విద్యుత్ ను రూ.1.5కే ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ నెల నుంచి దీనిని అమలు చేయాల్సిందిగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీంతో ఇక జోన్లకు మాత్రమే పరిమితం కాకుండా ఆక్వా రైతులందరికీ రాయితీ విద్యుత్ అందుబాటులోకి రానుంది. ఈ నిర్ణయంతో 12,500 మంది ఆక్వా రైతులకు లబ్ది కలగనుంది. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతం, పంటల సాగు, జల వనరులు తదితర అంశాలపై వ్యవసాయ శాఖతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఎల్ నినో సంక్షోభ నివారణ ప్రణాళికతో రాష్ట్రంలోని ప్రతీ రైతు వద్దకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. దీనికి సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, రైతులు అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ ప్రణాళికల్ని వారికి వివరించాలని సూచించారు. ఆగస్టు 7వ తేదీ నుంచి రైతులకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఎల్ నినో కారణంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అక్టోబర్ మాసం వరకూ లోటు వర్షపాతం నమోదయ్యే సూచనలున్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ ప్రణాళికలు అనుసరించేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ప్రత్యేకించి పీఎండీఎస్ విధానంలో సాగు చేసేందుకు ఉన్న అవకాశాలను రైతులకు వివరించేలా రైతుల వద్దకు వెళ్లాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఎల్ నినో లాంటి తీవ్ర వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో స్పష్టమైన విధానాన్ని రైతులకు అందించాలని అన్నారు. రైతు యాప్ ద్వారా పూర్తి సమాచారాన్ని క్షేత్రస్థాయిలో రైతులకు వేగంగా అందించాలని స్పష్టం చేశారు. వర్షపాతం తగ్గి, సాగు విస్తీర్ణం పెరుగుతోందని క్షేత్రస్థాయిలో వస్తున్న ఈ మార్పులకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎల్ నినో ఎఫెక్ట్ మిటిగేషన్ యాక్షన్ ప్లాన్ పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. పశువుల దాణా విషయంలోనూ వీబీ జీ రామ్ జీ అనుసంధానించాలన్నారు.

ఆఫ్ స్టైల్ పొగాకు రైతును ఆదుకునేందుకు రూ.94 కోట్లు:

ఆఫ్ స్టైల్ పొగాకుపై కిలోకు రూ.10 మద్దతు ధర ఇచ్చేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రేపటి నుంచే ఇది అమల్లోకి రావాలని సీఎం దిశానిర్దేశం చేశారు. 94 మిలియన్ కేజీల ఆఫ్ స్టైల్ పొగాకును కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దీని ద్వారా 44 వేల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, టొబాకో బోర్డు, రైతులు సహా 5గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసి సమీక్షించాలని సీఎం నిర్దేశించారు. అలాగే ఎఫ్ సీవీ పొగాకు కొనుగోళ్లు ప్రస్తుతం 48.27 మిలియన్ కేజీల కొనుగోళ్లు జరిగాయని అధికారులు వివరించారు. రైతులను ఆదుకునేలా బ్యారెల్ కు రూ.50 వేల రుణం ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. ఆక్వా సంక్షోభాన్ని నివారించేలా రొయ్య మేత ధరల నియంత్రణపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు.

. రాయలసీమను ఉద్యాన హబ్ గా తీర్చిదిద్దే అంశంపై వేగంగా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు. త్వరలోనే 201 ఉద్యాన క్లస్టర్లను ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఇక నుంచి ప్రతీ మంగళవారం వ్యవసాయం, అనుబంధ రంగాలపై, ఎల్ నినో ప్రభావం నియంత్రణా చర్యలపై సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, వ్యవసాయ, జల వనరులు, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## జల్ జీవన్ పనుల వేగం మరింత పెంచాలి

(మొదటి పేజి (తరువాయి)

మందికి దాహార్తి తీర్చే బలమైన సంకల్పాన్ని ఈ ప్రాజెక్టుల ద్వారా ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. నిర్ణీత గడువులోపు ముఖ్యమైన నిర్మాణాలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ జల్ జీవన్ పనుల వేగం మరింత పెంచాలని స్పష్టం చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో చేపట్టిన జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై పవన్ కళ్యాణ్ సమీక్షించారు. ఇన్ టేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లతోపాటు పైప్‌లైన్ల నిర్మాణం వంటి కీలక పనుల పురోగతికి సంబంధించిన వివరాలపై ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులతో సమీక్షించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో రూ.3,050 కోట్లతో చేపట్టిన పనులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సాగుతుండడంపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

పనుల పురోగతి వివరాలు:

ఈ సమీక్షలో పనుల వివరాలను అధికారులు తెలియజేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రూ.1,650 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాన్ని 10 నియోజకవర్గాల పరిధిలో సుమారు 20 లక్షల మందికి తాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రెండు ఇంటేక్ వెల్స్, యాక్సెస్ బ్రిడ్జిల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్టు అధికారులు తెలిపారు. 111 ఎంఎల్డీ, 75 ఎంఎల్డీ సామర్థ్యాలతో ఏర్పాటు చేస్తున్న నీటి శుద్ధి కేంద్రాల్లో ఒకటి నిర్మాణ దశలో ఉన్నట్టు వివరించారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు కోసం రూ.151 కోట్లకు పైగా ప్రభుత్వం వెచ్చించగా, 182 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణం పూర్తయింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో రూ.1,400 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు ద్వారా సుమారు 13.50 లక్షల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీనికి సంబంధించి ఇంటేక్ వెల్, యాక్సెస్ బ్రిడ్జి, 155 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి శుద్ధి ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. రెండు పథకాల కింద సుమారు 400 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం పూర్తయినట్టు అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో గత ఏడాది డిసెంబర్‌లో పశ్చిమ గోదావరి జిల్లా పెరవలిలో రూ.3,050 కోట్ల అంచనా వ్యయంతో అమరజీవి జలధారకు శ్రీకారం చుట్టాం. రెండు మెగా వాటర్ గ్రిడ్ పథకాల నిర్మాణంలో కీలకమైన ఇంటేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లు, పైప్‌లైన్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. పనులన్నీ నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా సంబంధిత శాఖలతో సమన్వయంతో పని చేయాలి.

ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లతో నిరంతర పర్యవేక్షణ:

కేటాయింపుల ప్రక్రియ పూర్తయ్యి నత్తనడకన నడుస్తున్న పనులపై దృష్టి సారించాలి. ముఖ్యంగా పైపు లైన్ల నిర్మాణానికి సంబంధించి ఇతర శాఖల అనుమతులు పెండింగ్ లో ఉంటే ఆ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి. ఆర్ అండ్ బి, జాతీయ రహదారి అథారిటీ, పంచాయతీరాజ్ శాఖలు, అవసరం ఉన్న చోట అటవీశాఖలతో సమన్వయం చేసుకుంటూ, పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ల ద్వారా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, రాష్ట్ర కార్యాలయానికి సమాచారం ఇవ్వాలి. ముఖ్యంగా నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న తీర ప్రాంత గ్రామాల్లో పనుల వేగం పెంచాలి. అదే సమయంలో నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడవద్దు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడతా. నిర్మాణ పనులకు సంబంధించి నాణ్యతాపరమైన తనిఖీలు స్వయంగా నిర్వహిస్తాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు.


## డబుల్ ఇంజిన్ సర్కార్... ట్రిపుల్ రీజియన్ ప్రణాళిక

(మొదటి పేజి (తరువాయి)

భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెక్కలు వచ్చిన భావన ప్రజల్లో ఏర్పడిందన్నారు. ఉత్తరాంధ్రను అంతర్జాతీయ అవకాశాలకు గేట్‌వేగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పారు. దీన్ని ప్రజలు గ్రహించారు కాబట్టే ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి ప్రజల నుంచి చక్కటి మద్దతు లభించిందని ముఖ్యమంత్రి అన్నారు. పీపీపీ పద్దతిలో ప్రాజెక్టులు చేపడుతుంటే వ్యతిరేకించిన వారు అదే పీపీపీ పద్దతిలో చేపట్టిన భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ క్రెడిట్ మాత్రం తమదని చెప్పుకుంటున్నారని సీఎం విమర్శించారు. పెట్టుబడులు వస్తే పరిశ్రమలు వస్తాయని పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు, ఆదాయం పెరుగుతాయని, ఆదాయం పెరిగితే మరింత సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

గుంతల రోడ్లు.. గుదిబండ అప్పులు:

2019--24 మధ్య రాష్ట్రాన్ని విషవలయంలోకి నెట్టారని, రోడ్లన్నీ గుంతలమయమయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడంతోపాటు అభివృద్ధి వేగాన్ని నిలిపివేశారని అన్నారు. ఆదాయాలు తగ్గి ఖర్చులు పెరిగిన పరిస్థితుల్లో అప్పులు పెంచుకుంటూ వెళ్లారని, చివరకు రాష్ట్రం దివాళా తీసే పరిస్థితి ఏర్పడిందని వివరించారు. 2019లో పరిపాలన ప్రారంభించిన తీరు ప్రజా వేదిక కూల్చివేతతోనే స్పష్టమైందని పేర్కొన్నారు. కలెక్టర్ కాన్ఫరెన్స్ పెట్టి మరీ ప్రజా వేదికను కూల్చారు. దీన్ని గర్వం అనాలా..? మదం అనాలా..? దీనికి పేరే లేదేమో..? అని సీఎం ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాలనలో విధానపరమైన నిర్ణయాల కంటే విధ్వంసకర చర్యలకే గత ప్రభుత్వంలో




ప్రాధాన్యం ఇచ్చిందని విమర్శించారు. 2019--24 మధ్య రాష్ట్రాన్ని అన్ని విధాలుగా వెనక్కి నెట్టారని సీఎం అన్నారు. మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో పురోగతి ఆగిపోయిందని, రోడ్ల నిర్వహణ సరిగాలేక గుంతలమయంగా మారాయని తెలిపారు. శాంతిభద్రతల పరిస్థితి దెబ్బతినడంతో పెట్టుబడిదారుల్లో నమ్మకం తగ్గిందన్నారు. పరిశ్రమలు రావాల్సిన చోట ఉన్నవి కూడా వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడిందని, కొత్త పెట్టుబడులు లేకుండా పోయాయని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత ప్రభుత్వం తీవ్రంగా దిగజార్చిందని చంద్రబాబు విమర్శించారు. నాటి ప్రభుత్వ నిర్వాకం వల్ల అప్పులు రూ.9.74 లక్షల కోట్లకు చేరాయని, అప్పులు తీర్చే సామర్థ్యం లేని రాష్ట్రంగా నీతి ఆయోగ్ పేర్కొనే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆదాయాలు తగ్గుతున్నా ఖర్చులు మాత్రం పెరిగాయని, ప్రభుత్వ ఆస్తులు, భూములను తాకట్టు పెట్టి మరీ అప్పులు తెచ్చారని ఆరోపించారు. రాష్ట్రం దివాళా తీసే స్థాయికి చేరడంతో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

# సమాచార హక్కు చట్టంపై రెవెన్యూ అధికారులకు అవగాహన అవసరం

**•బత్తలవల్లం దళితుల సీలింగ్ భూముల ఆక్రమణ వ్యవహారంలో ఆలస్యమైన అప్పీల్ ప్రక్రియపై బాధితుల ఆవేదన**


**•రెండో అప్పీల్‌తో రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించిన అర్జీదారులు**


**•నిర్లక్ష్యం పై హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరిక**

ఐ ఎన్ బి టైమ్స్, సూళ్లూరుపేట, 04 ఆగస్టు 2026: సమాచార హక్కు చట్టం--2005 అమలులో రెవెన్యూ శాఖ అధికారులకు మరింత అవగాహన, బాధ్యతాయుతమైన వ్యవహారశైలి అవసరమనే అభిప్రాయం మరోసారి వ్యక్తమైంది. తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం గ్రామానికి చెందిన దళితుల సీలింగ్ భూముల వ్యవహారంలో సమాచార హక్కు చట్టం 2005 కింద దాఖలు చేసిన దరఖాస్తుకు సంబంధించి నిర్ణీత గడువులో స్పందన లేకపోవడంతో బాధితులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం (04-08-2026) సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో జరిగిన మొదటి అప్పీల్ విచారణలో కూడా పూర్తి స్థాయి సమాచారం అందకపోవడంతో అర్జీదారు నార్నె వెంకటసుబ్బయ్య తరపున హాజరైన కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ రాష్ట్ర ప్రతినిధి జి శిరీష్ బాబుతో పాటు బాధితులు చంద్రశేఖర్, రాజయ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టం నిర్దేశించిన గడువులు దాటిపోయిన నేపథ్యంలో రెండో అప్పీల్ కోసం రాష్ట్ర సమాచార కమిషనర్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు.

బత్తలవల్లం గ్రామ దళితులకు చెందిన సీలింగ్ భూములు స్వాధీనం అయ్యాయా? కాలేదా? అనే అంశంపై స్పష్టమైన రికార్డులు, సంబంధిత పత్రాల నకళ్లు ఇవ్వాలని పలుమార్లు కోరినా, అధికారుల నుంచి తగిన స్పందన రాలేదని వారు ఆరోపించారు. ఫలితంగా సమస్య పరిష్కారం కాకుండా మరింత జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో తరచూ అధికారులు బదిలీ అవుతుండటంతో ప్రతి కొత్త అధికారి మొదటి నుంచి వ్యవహారాన్ని పరిశీలించాల్సి వస్తోందని, దీంతో వాస్తవ పరిస్థితులు పక్కదారి పడుతున్నాయని బాధితులు పేర్కొన్నారు. ఒక అధికారి ప్రారంభించిన ప్రక్రియను మరొక అధికారి కొనసాగించకపోవడం వల్ల ప్రజలకు న్యాయం ఆలస్యం అవుతోందని అన్నారు.

సమాచార హక్కు చట్టం ప్రజలకు పారదర్శక పాలనను అందించేందుకు రూపొందించిన శక్తివంతమైన చట్టమని, అయితే దానిని అమలు చేసే అధికారులకు చట్టంపై పూర్తి అవగాహన లేకపోతే ప్రజలు అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. దళితుల సీలింగ్ భూముల సమస్యను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై అవసరమైతే ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయిస్తామని అర్జీదారు నార్నె వెంకటసుబ్బయ్య స్పష్టం చేశారు. బాధ్యతలను విస్మరిస్తూ సమస్యలను




| | | |
|---|---|---|
| 3 | ఒకవేళ స్వాదీనం చేయని యెడల అందుకు గల కారణాలను తెలిపే నకలు కాపీ పంపగలరు. | పైన పేర్కొన్న పాయింట్లకు సంబంధించి, మీరు కోరిన సమాచారం అంటే కారణాలు,సమాచారం యొక్క నిర్వచనం కిందకు రాదని తెలియజేయడమైనది. RTI చట్టం, 2005 సెక్షన్ 2(f) ప్రకారం, "సమాచారం" అంటే రికార్డులు, పత్రాలు, మెమోలు, ఇ-మెయిల్‌లు, అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్‌లు, ఆదేశాలు, లాగ్‌బుక్‌లు. ఒప్పందాలు, నివేదికలు, పత్రాలు, నమూనాలు, నమూనాలు, ఏదైనా ఎలక్ట్రానిక్ రూపంలో ఉన్న డేటా మెటీరియల్. |

తహశీల్దారు
వరదయ్యపాలెం మండలము.

పొందువారు:
శ్రీ నార్నే వెంకట సుబ్బయ్య సమతా నగర్ , పదవ లైన్ , ఒంగోలు



L.Dis.ఆర్.టి.ఐ.నెం./36/2026. తేది: 03.08.2026

తహశీల్దారు వారి కార్యాలయము, వరదయ్యపాలెం మండలం

ఎండార్సుమెంటు

విషయము:- సమాచార హక్కు చట్టము 2005 – తిరుపతి జిల్లా - సూళ్ళురుపేట డివిజన్ - వరదయ్యపాలెం మండలము - బత్తలవల్లం గ్రామం కల్కి ఆక్రమం WP NO.12734/2008 మరియు PGRS NO.TPT 20250502233 తేది :13.8.2025 లకి సంబంధించి వివరముల నకలు - సమాచార హక్కు చట్టము -2005 క్రింద సమాచారము కోరిన విషయము.

సూచిక:- 1.శ్రీ నార్నే వెంకట సుబ్బయ్య సమతా నగర్ , పదవ లైన్ , ఒంగోలు వారి అర్జీ తేది:15.05.2025
2.శ్రీ యుత రెవిన్యూ డివిజనల్ అధికారి,సూళ్ళురుపేట వారి విచారణ తాఖీదు నెం. స్పెషల్ ఓ.నెం/ఆర్.టి.ఐ/19(1)/111/2026 తేది :28/07/2026

*****

పై సూచికను అనుసరించి మీరు సమాచార హక్కు చట్టము 2005 లో ని సెక్షన్ 6(1) క్రింద బత్తలవల్లం గ్రామం కల్కి ఆక్రమం WP NO.12734/2008 మరియు PGRS NO.TPT 20250502233 తేది :13.8.2025 లకి సంబంధించి ఈ క్రింది సమాచారమును కోరియున్నారు.

| వ. సం. | కోరిన సమాచారము | అందజేసిన సమాచారము /రిమార్కులు |
|---|---|---|
| 1 | TPT 20250502233 / 13.8.2025 నాడు తిరుపతి జిల్లా కలెక్టరు ఈ కేసు తీర్పు వచ్చిన తరువాత దళితుల భూములు వారికి స్వాదీనం చేస్తామని లెటర్ వ్రాశాడు.కలెక్టరు గారి హామీని అమలు పరచిన నకలు కాపీ సమాచార హక్కు చట్టం కింద పంపగలరు. | గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి నుండి తీర్పు ప్రతి ఈ కార్యాలయమునకు అందియుండలేదు. సదరు విషయంలో ఈ కార్యాలయం నుండి తదుపరి చర్యలేవీ చేపట్టబడలేదు. |
| 2 | కల్కి ఆక్రమించిన దళితుల భూములు మూడెకరాల డెబ్బై నాలుగు సెంట్లు దళితులకు స్వాదీనం చేసిన సమాచారం కాపీ పంపగలరు | గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి నుండి తీర్పు ప్రతి ఈ కార్యాలయమునకు అందియుండలేదు. సదరు విషయంలో ఈ కార్యాలయం నుండి తదుపరి చర్యలేవీ చేపట్టబడలేదు. |

నీరుగార్చే విధానాన్ని సహించబోమని, చట్టబద్ధంగా తమ హక్కుల కోసం చివరివరకు పోరాడుతామని ఆయన తెలిపారు. ఈ ఘటన సమాచార హక్కు చట్టం అమలులో సమయపాలన, పారదర్శకత, అధికారుల బాధ్యత ఎంత ముఖ్యమో మరోసారి గుర్తు చేస్తోందని ప్రజా సంఘాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. రెవెన్యూ శాఖ అధికారులు ఆర్ టీ ఐ చట్టంపై ప్రత్యేక శిక్షణ పొందడంతో పాటు, అప్పీళ్లను నిర్ణీత గడువులో పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని డీవీఎంసీ మెంబెర్,సీసీఆర్ రాష్ట్ర కార్యదర్శి, దేవాంగ అభ్యుదయ సేవా సంఘం ఫౌండర్ ప్రెసిడెంట్ గుత్తి త్యాగరాజు సూచించారు. ఎస్ సి, ఎస్ టి సమస్యల పరిష్కారం కోసం డీవీఎంసీ కృషి చేస్తున్న విషయాన్ని గుర్తుకు తెచ్చారు.

# వరంగల్ లో అతిపెద్ద క్యాన్సర్ హాస్పిటల్:

**- మంత్రి దామోదర్ నరసింహ**


**- ఐఏఎస్ ని స్పెషల్ ఆఫీసర్ గా నియమించాలని వినతి**



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ 04: ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక క్యాన్సర్ వైద్య సేవలను అందించే విధంగా వరంగల్ క్యాన్సర్ హాస్పటల్ ను అభివృద్ధి చేస్తామని మంత్రి దామోదర్ నరసింహ తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఈ ఏడాది చివరి కల్లా అందుబాటులోకి తీసుకొస్తామని, నిమ్స్ తరహాలో వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు ఎల్ఓసిలు మంజూరు చేస్తామన్నారు.ఇది ఈలాగున ఉండగా.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ హాస్పటల్ లో పనితీరును మరింత సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఐఏఎస్ అధికారిని స్పెషల్ ఆఫీసర్ గా నియమించాలని మంత్రి దామోదర నర్సింహకు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేల ప్రతిపాదనను పరిశీలిస్తామని ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని విధాలుగా బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

# అల్లాపూర్ డివిజన్‌లో అధ్వానంగా మారిన రోడ్లు..

## అధికారులను నిలదీసిన బండి రమేష్



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 4కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ మంగళవారం అల్లాపూర్ డివిజన్‌లోని సఫ్దర్ నగర్ ప్రాంతంలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా నాలుగు నెలల క్రితం ఇదే ప్రాంతంలో పాదయాత్ర చేసినప్పుడు గుర్తించిన సమస్యలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ-బ్లాక్ రోడ్డు నిర్మాణంలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు.వెంటనే కూకట్‌పల్లి జోన్ జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన బండి రమేష్, రోడ్డు పనులను ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రారంభించాలని కోరారు. రోడ్డు పనులకు ఇప్పటికే నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాకపోవడంతో వర్షాకాలంలో ఈ-బ్లాక్ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

మంజీరా పైప్‌లైన్ పనులను సాకుగా చూపుతూ రోడ్డు పనులు నిలిపివేయడం సరికాదని, అవసరమైతే వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరించి వెంటనే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

బండి రమేష్ పర్యటన సందర్భంగా స్థానిక కాలనీవాసులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల అవసరాలను బట్టి అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో అల్లాపూర్ వాజీద్ పాషా, అబ్దుల్లా, లక్ష్మణ్ గౌడ్, సాయి తులసి, రేష్మ, లక్ష్మి, రాము, రాంబాబు, శంకర్, నరసింహ, నరసింహ యాదవ్, వేణు, సతీష్‌తో పాటు స్థానిక కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# సమస్యలపై సిఎంసి కమిషనర్ కు ఏకరువు పెట్టిన ప్రజలు, నేతలు.

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 4
సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన బాలానగర్ డివిజన్ లోని రాజుకాలనీ కమ్యూనిటీ హాల్ లో మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పుష్పగుచంతో కమిషనర్ కు అందజేసి స్వాగతం పలికారు. సమస్యలపై కమిషనర్ సమీక్షా సమావేశం విర్వహిస్తున్నారు అని తెలుసుకున్న వివిధ పార్టీల నేతలు కార్యక్రమానికి హాజరయ్యారు. మొదట కమిషనర్ సృజన మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కరుగా చెప్పాలని కోరారు. కార్యక్రమానికి హాజరైన కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా భారీ వర్షాలు పడిన ప్రతీసారీ కల్యాణినగర్ ముంపునకు గురై కాలనీ మొత్తం నీటిలో మునిగిపోతుందని, దీన్ని నివారించేందుకు శాశ్వత పరిష్కారం వెతకాలని కోరారు. చెరబండరాజునగర్ కాలనీలో శ్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోకుండా ఉందని అభివృధి కోసం కృషి చేయాలని కోరారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు, స్థానిక ప్రజలు స్థానిక సమస్యలపై ఏకరువు పెట్టారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిగారి లక్మయ్య,-ూ బ్లాక్ ూజ సెల్ ప్రెసిడెంట్ బందీగా బాల నరసింహ,మేడ్చల్ ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్,బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్,బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్,కళ్యాణినగర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యూసఫ్, బాలానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు డా.కిరణ్, బాలానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కవిత కాతురాయ, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు. నాలుగు నెలల తరువాత మళ్ళీ వస్తా ఈ సందర్భంగా కమిషనర్ సృజన మాట్లాడుతూ స్థానిక ప్రజలు




చెప్పిన ప్రతీ సమస్యను రాసుకుంటున్నామని, సాధ్యమైనంతవరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన పరిధిలో ఉన్న ప్రతీ డివిజన్ ను రోజుకు ఒకసారి తిరిగి అక్కడి సమస్యలను తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగిందని చెప్పారు.

ప్రజలు చెప్పిన సమస్యలను కేవలం రాసుకోవడమే కాకుండా సమస్య పరిష్కారం ఎంతవరకు వచ్చిందని తెలియజేసేందుకు నాలుగు, ఐదు నెలలకు ఒకసారి మళ్ళీ వచ్చి తప్పకుండా చెబుతానని స్పష్టం చేశారు.

# అభివృద్ధి.. సంక్షేమమే కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ప్రతీక





ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఆగస్టు 4: గత పాలకుల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కూటమి పాలనలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు గత పాలకుల వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నందిగామ పట్టణం 17వ వార్డులో కూటమి నేతలతో కలిసి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు.

గత పాలకుల హయాంలో అభివృద్ధి పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని పేర్కొంటూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సమస్యను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి, ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్న తీరును ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలకు వివరించారు.

నందిగామ నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కూటమి నేతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో నందిగామ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు.

# చిన్నారుల చిరునవ్వుకు శ్రీదంత్ భరోసా

**- లక్ష మంది విద్యార్థుల దంత ఆరోగ్యానికి మరో ముందడుగు**

**- కలెక్టర్ డా. జి.లక్ష్మిశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్**




ఐ ఎన్ బి టైమ్స్ విజయవాడ ఆగస్టు 4:చిన్నారుల నవ్వు నిండుగా.. దంత ఆరోగ్యం మెండుగా ఉండాలనే సంకల్పంతో పాఠశాల విద్యార్థులకు డా. శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ అందిస్తున్న ఉచిత దంత ఆరోగ్యం, వైద్య సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మిశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. మంగళవారం నగరంలోని పటమట కొమ్మా సీతారామయ్య జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో డా. శ్రీధర్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీదంత్ స్కూల్ డెంటల్ హెల్త్ కార్యక్రమాన్ని కలెక్టర్ లక్ష్మిశ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించారు. ఇప్పటివరకు ఫౌండేషన్ ద్వారా 12 లక్షల మందికిపైగా పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించినట్లు డా. అరుమళ్ల శ్రీధర్‌రెడ్డి వివరించారు. ఇప్పుడు మరో ముందడుగుగా లక్ష మంది పిల్లల దంత ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా రూపొందించిన కార్యక్రమం గురించి ఇటీవల ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మిశ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు దంత ఆరోగ్యం ఎంతో కీలకమని.. దంత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు, అవసరమైన వైద్య సేవలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య ఆంధ్ర సాకారంలో డా. శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ అందిస్తున్న భాగస్వామ్యం స్ఫూర్తిదాయకమన్నారు. ఆరోగ్యవంతమైన చిరునవ్వుతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ అన్నారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు డా. శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. లక్ష మంది విద్యార్థుల దంత ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతమైన దంతాలతో, అందమైన చిరునవ్వుతో ఎదగాలని ఆకాంక్షిస్తూ, తల్లిదండ్రులు కూడా పిల్లల దంత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచించారు.

కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి: పిన్నెల్లి రామకృష్ణారెడ్డి




ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఆగష్టు 4:పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణంలోని పీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల నియోజకవర్గ స్థాయి టౌన్ హాల్ సమావేశం మంగళవారం ఘనంగా నిర్వహించారు.సమావేశంలో డీఎస్సీ నియామకాల్లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ విద్యార్థులు,నిరుద్యోగ యువత తరఫున పలు డిమాండ్లను నాయకులు వినిపించారు.డీఎస్సీ అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని,ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,నిరుద్యోగ భృతి రూ.3,000ను అమలు చేయాలని,ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ..డీఎస్సీ అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఎవరూ ఆటలాడరాదని,యువతకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ తరఫున పోరాటం కొనసాగిస్తామని అన్నారు.ఈ సమావేశంలో మాచర్ల నియోజకవర్గ పరిశీలకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ),వైఎస్సార్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు పానుగంటి చైతన్య,నియోజకవర్గ పార్టీనాయకులు ,కార్యకర్తలు,అభిమానులు,విద్యార్థులు,నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 26వ వార్డులో టీడీపీ ఇంటింటి ప్రచారం

.. పాల్గొన్న జూలకంటి గౌతమ్ రెడ్డి



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఆగష్టు 4:
రాష్ట్రంలో ప్రజా సంక్షేమం,అభివృద్ధినే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జూలకంటి గౌతమ్ రెడ్డి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో,మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న టీడీపీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాచర్ల పట్టణంలోని 26వ వార్డులో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జూలకంటి గౌతమ్ రెడ్డికి 58వ బూత్ ఇన్‌చార్జి, పల్నాడు జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి షేక్ జానీ భాష పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.అనంతరం గౌతమ్ రెడ్డి పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో రాష్ట్రంలో, మాచర్ల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు,అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు.ప్రజలకు మెరుగైన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి,సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. అలాగే 'తల్లికి వందనం', గ్యాస్, శ్రీశక్తి తదితర సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు.ప్రచార కార్యక్రమం అనంతరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని సందర్శించిన జూలకంటి గౌతమ్ రెడ్డికి ఆలయ చైర్మన్ కొమెర అనంత రాములు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గౌతమ్ రెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు,కజ్జం సైదయ్య,సూరె యలమంద, వార్డు అధ్యక్షుడు మణికంఠ,మాజీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ రసూల్, షేక్ జాన్ అహ్మద్,కూటమికార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరో బాదుడుకు సిద్ధం అవుతున్న ట్రంప్

వాషింగ్టన్,ఆగస్ట్4: వలసలపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కారు మరో వీసా ఫీజును తెరపైకి తెచ్చింది. బడా కార్పొరేషన్ల హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్ల రెన్యువల్స్‌పై అదనపు ఫీజు విధించేలా ప్రతిపాదనలను సిద్ధం చేస్తుంది. ఈ దిశగా 9-11 రెస్పాన్స్ అండ్ బయోమెట్రిక్ ఎంట్రీ-ఎగ్జిట్ ఫీజును వీసా రెన్యూవల్స్‌కు వర్తించేలా రూపొందించిన నిబంధనలు తుది రూల్ మేకింగ్ దశకు చేరుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇది అమల్లోకి వస్తే కంపెనీలకు హెచ్-1బీ వీసాదారులను కొనసాగించడం మరింత భారంగా మారుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సగానికి పైగా హెచ్-1బీ వీసాదారులు, ఎల్-1వీ వీసాదారులు ఉన్న అమెరికన్ కంపెనీలపై ఈ అదనపు ఫీజును విధించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ, కార్మిక శాఖ, విదేశాంగ శాఖ కసరత్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఇలాంటి బడా సంస్థలు కొత్త విదేశీ వర్కర్లను స్పాన్సర్ చేసే సమయంలో హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్లపై అదనంగా 4 వేల డాలర్ల ఫీజును చెల్లిస్తున్నాయి. ఇకపై విదేశీ ఉద్యోగిని కొనసాగించేందుకు చేసే రెన్యూవల్స్ విషయంలోనూ ట్రంప్ సర్కారు అదనపు ఫీజు విధించే అవకాశం ఉంది. అమెరికా పౌరసత్వ, వలస సేవల శాఖ లెక్కల ప్రకారం, ప్రభుత్వం జారీ చేసే హెచ్-1బీ అనుమత్లో అధిక శాతం రెన్యువల్స్‌కు సంబంధించినవే. 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 4.06 లక్షల హెచ్-1బీ అప్లికేషన్లను ఆమోదించగా వాటిల్లో 71 శాతం రెన్యూవల్స్‌కు సంబంధించినవేనని తేలింది.

# అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

ప్రత్యేక వైద్యసేవలు అందక ప్రజల ఇక్కట్లు

కమిషనర్ లేక గాలిలో దీపంలా వైద్యవిధాన పరిషత్

సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్4(ఆర్ఎన్ఎ):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శిం చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు అవస రమైన గైనకాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ, పీడి యాట్రిక్ తదితర ప్రత్యేక వైద్య సేవలను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిస్థితి కమిషనర్ లేక గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు పోస్టుపెట్టారు. గత రెండు నెలలుగా పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో ÷ఎఖ పరిధిలోని ఎంసీహె చ్, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్సీ మొత్తంగా 184 ఆస్పత్రుల పరిస్థితి అగమ్యగోచ రంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల హాజరు, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను పర్యవేక్షించే అధికార యంత్రాంగమే లేకుండా పోయిందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. దీంతో ఒకవైపు వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.
మరోవైపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సరైన వైద్య సేవలు అందక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది వేతనాలు, సర్వీస్ సమస్యలు సహా ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ÷ఎఖని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చి ప్రభుత్వంలో విలీనం చేయాలని తమ హయాంలో నిర్ణయించామని ప్రస్తావించారు. దాదాపు మూడేళ్లు గడుస్తున్నా సర్వీసు నిబంధనలు రూపొందించక పోవడం, లక్ష్యం కార్యరూపం దాల్చకపోవడం దురదృష్టక రమని హరీశ్‌రావు అన్నారు. దీంతో వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్ర నిరాశకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. ఇదే విషయమై ఉద్యోగులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా లాభం లేకుండా పోతుందని తెలిపారు. రో÷-లడెక్కి నిరసనలు తెలియచేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది
సమస్యలతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు.
వెంటనే డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు సంబంధించి వెంటనే కమిటీ వేసి సర్వీస్ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని, తక్షణమే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# వృద్ధుల కోసం మౌలిక సదుపాయాలను కల్పిస్తాం -- వడ్డేపల్లి రాజేశ్వరరావు



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 4కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లోని సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ప్రతినిధుల , వసంత్ నగర్ డివిజన్ కోఆర్డినేటర్ గురుప్రసాద్ ఆహ్వానం మేరకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మంగళవారం సీనియర్ సిటిజన్స్ పార్క్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పార్కులో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, వృద్ధులకు ప్రశాంతమైన వాతావరణంలో విహరించేలా అన్ని మౌలిక సదుపాయాలతో పార్కును అభివృద్ధి చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు పార్కులో నెలకొన్న వివిధ సమస్యలను రాజేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. పార్కు అభివృద్ధి, వాకింగ్ ట్రాక్, కూర్చునే బెంచీలు, పచ్చదనం, తాగునీరు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాల మెరుగుదల వారి దృష్టికి తీసుకొచ్చారు.సమస్యలను ఓర్పుగా విన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి అవసరమైన అభివృద్ధి పనులను పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి, ఎంపీ నిధుల ద్వారా సాధ్యమైనంత త్వరగా పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని రాజేశ్వరరావు తెలిపారు.అలాగే సీనియర్ సిటిజన్స్ ప్రతిరోజూ యోగా, ఆరోగ్య సాధనతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు వారి విజ్ఞప్తి మేరకు యోగా కార్పెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ రాజేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేశబత్తుల సుధ,ప్రీతం రెడ్డి,ఎం. కోటేశ్వరరావు, సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు సుబ్బరాజు, శివశంకర్ రెడ్డి, ప్రొఫెసర్ అప్పారావు, రామకృష్ణ, భానుమతి, గాయత్రి, రమణారావు, జనార్ధన్, కొండరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయలు అమ్ముతూ.. బస్తాలు మోస్తూ. . ఫీజు బకాయిలపై బిజెపి వినూత్న నిరసన



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 4 కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని భరత్ నగర్ కూరగాయల మార్కెట్‌లో "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా భారతీయ యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన వినూత్న నిరసన కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మార్కెట్‌లో కూరగా యలు విక్రయించడం, కూరగా యల బస్తాలు మోయడం, రోడ్లు ఊడవడం వంటి పనులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అనంతరం వ్యాపారులు, కార్మికులు, ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ మొండి వైఖరిని వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.'రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు లేకుంటే మేమే మార్కెట్‌లో కూరగాయలు అమ్ముతాం... బస్తాలు మోస్తాం... రోడ్లు ఊడుస్తాం... వాటితో వచ్చిన డబ్బును ప్రభుత్వానికి అందిస్తాం. కానీ పేద విద్యార్థుల భవిష్యత్తుతో మాత్రం చెలగాటం ఆడవద్దు" అంటూ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు.ప్రజల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ఆయన, వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని, లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యువమోర్చా నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ వ్యాపారులు, కార్మికులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థులకు మద్దతు ప్రకటించారు.

# ట్రంప్ సుంకాల నిర్ణయాలపై చిక్కులు

న్యాయస్థానాల్లో సవాల్ చేసిన 25 రాష్ట్రాలు

వాషింగ్టన్,ఆగస్ట్4:సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీసుకున్న నిర్ణయం ఇప్పుడు న్యాయపరమైన చిక్కుల్లో పడింది. భారత్‌తో సహా 60 భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన కొత్త పన్నులను సవాలు చేస్తూ.. అమెరికాలోని 25 డెమొక్రటిక్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ ప్రభుత్వం తమ చట్టబద్ధమైన పరిమితులను దాటి వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ దావా వేశాయి. న్యూయార్క్‌లోని 'యుఎస్ కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్'లో 25 రాష్ట్రాల కూటమి ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. వెట్టి చాకిరీ ద్వారా తయారుచేసిన వస్తువుల దిగుమతులపై సరైన నిషేధం అమలు చేయడం లేదనే ఆరోపణలతో గత నెలలో ట్రంప్ ప్రభుత్వం సుంకాలను విధించింది. భారత్ సహా దాదాపు 60 భాగస్వామ్య దేశాల నుంచి వచ్చే దిగుమతులపై 10 శాతం నుంచి 12.5 శాతం వరకు కొత్త సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సుంకాల వల్ల వినియోగదారులు, వ్యాపారాలపై భారం పడుతుందన్న 25 రాష్ట్రాలు ఇప్పుడు కోర్టును ఆశ్రయించాయి. ఇంతకుముందు కూడా ట్రంప్ విధించిన అనేక సుంకాల నిర్ణయాలు అమెరికా కోర్టులలో చట్టపరమైన చిక్కులను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త టారిఫ్‌లపై నమోదైన కేసు ట్రంప్ వాణిజ్య విధానాలకు మరో పెద్ద పరీక్షగా మారనుంది.ప్రారంభంలో భారత్‌పై 12.5 శాతం టారిఫ్ విధించాలని ప్రతిపాదించినప్పటికీ.. వెట్టి చాకిరీ నిరోధక చట్టాల అమలును భారత్ వేగవంతం చేయడంతో ఈ పన్నును 10 శాతానికి తగ్గించారు. చమురు, సహజ వాయువు, ఎరువుల దిగుమతులకు, అలాగే యూఎస్-మెక్సికో-కెనడా వాణిజ్య ఒప్పందం పరిధిలోకి వచ్చే వస్తువులకు ఈ పన్నుల నుంచి మినహాయింపు ఇచ్చారు

# సౌర విద్యుత్ కనెక్షన్లకు ప్రాధాన్యం

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి,ఆగస్ట్4:
సౌర విద్యుత్ ద్వారా లక్షలాది కనెక్షన్ల లక్ష్యంతో ముందు కు వెళ్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రైతులకు పెద్ద ఎత్తున వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నామని చెప్పారు. భారీగా రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. విద్యుత్ రంగంపై ప్రభుత్వం ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిందని మంత్రి అన్నారు. పవర్ సెక్టార్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేశామన్నారు. వైసీపీ హయాంలో విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం చేశారని విమర్శించారు. అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు వల్ల నష్టాలు జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టామని తెలిపారు. గత ఏడాది కొంతమేర విద్యుత్ ఛార్జీలు తగ్గించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు కొనసాగుతోందని వెల్లడించారు. ట్రాన్స్‌మిషన్ లైన్ల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజల నుంచి వినతులు వచ్చాయని.. రెవెన్యూ, భూ, విద్యుత్, పెన్షన్ సమస్యలపై వినతులను స్వీకరించామన్నారు. జిల్లా కలెక్టర్లు, అధికారులు, ఎస్పీలతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.